ప్రజాశక్తి

గురువారం 27 నవంబర్ 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందే

గుంటూరు, పల్నాడు కలెక్టరేట్‌ల ఎదుట కార్మిక, రైతు, ప్రజాసంఘాల ధర్నా - 8 లో



జెడ్పీ స్థాయి సంఘ అజెండాకు తిరస్కారం

8 లో



మార్గం మధ్యలో బైక్ ర్యాలీని ఆపి నాయకులతో మాట్లాడుతున్న పోలీసులు

శంకుస్థాపనలతో సరిపుచ్చొద్దు

- నిర్మాణాలు పూర్తి చేసి ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలి
- రైతుల ప్లాట్లకు రుణ సదుపాయం ఎందుకివ్వరు
- అసైన్డ్, జరీబు భూముల రైతుల సమస్యలను పరిష్కరించాలి
- ప్రభుత్వం స్పందించకుంటే కార్యాచరణను ప్రకటిస్తాం
- ఉండవల్లి - రాయపూడి బైక్ ర్యాలీలో సిపిఎం నాయకులు

2 లో

వేంకటేశ్వర స్వామి ఆలయ విస్తరణకు నేడు శంకుస్థాపన

హాజరుకానున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - తుళ్లూరు

అమరావతి రాజధాని పరిధిలోని వెంకటపాలెంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం శంకుస్థాపన చేయనున్నారు. రూ.260 కోట్లతో రెండు దశల్లో చేపట్టనున్న పనులకు సిఎం చేతుల మీదుగా భూమిపూజ జరుగనుంది. మొదటి దశలో రూ.140 కోట్లు వ్యయంతో వివిధ పనుల్ని చేపట్టనున్నారు. రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారం నిర్మించనున్నారు. ఏడంతస్తుల మహా రాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ నిర్మిస్తారు. వీటి నిర్మాణాలకు రూ.48 కోట్లు ఖర్చు కానుంది. ఇక రెండోదశ పనులను రూ.120 కోట్లతో చేపట్టనున్నారు. శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, అన్నదాన కాంప్లెక్స్, యాత్రికులకు విశ్రాంతి భవనం, అర్చకులు-సిబ్బందికి క్వార్టర్స్, రెస్ట్ హౌస్, పరిపాలనా భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ వంటి పనులను చేపట్టనున్నారు. ఇప్పటికే ఆలయ నిర్మాణం మొదటి విడత పూర్తైన నేపథ్యంలో రేపు శంకుస్థాపన అనంతరం రెండు, మూడవ విడత పనులు చేపట్టనున్నారు. 4వ విడత పనుల్ని కూడా త్వరలోనే చేపట్టి టెండర్లు పిలుస్తారు.

భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం

ప్రజాశక్తి - తాడేపల్లి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లి పట్టణ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు మరియు పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు శ్రీ బుర్రముక్కు వేణుగోపాలసోమి రెడ్డి విచ్చేసి అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు సిహెచ్ మధు, రాష్ట్ర మున్సిపల్ విభాగ ఉపాధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముదిగొండ ప్రకాష్, గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర రావు(పండు), జిల్లా మైనార్టీ విభాగ కార్యవర్గ సభ్యుడు సయ్యద్ సలాం,నియోజకవర్గ బూత్ కమిటీ మరియు మున్సిపల్ విభాగ అధ్యక్షులు దర్శి రమేష్, చిట్టిమల్ల సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు

77వ భారత రాజ్యాంగ అమలు దినోత్సవ సందర్భంగా బుధవారం పొన్నూరు లోని పార్టీ కార్యాలయంలో అంబటి మురళీకృష్ణ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ 77 వ అమలు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఘనమైన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చింతలపూడి మురళీకష్ణ , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పొనుగుపాటి పాల్ రాజు , మండల వైయస్ఆర్టియుసి అధ్యక్షులు రుద్రపాటి నాగేశ్వరరావు , 23వ వార్డు ఇన్చార్జి గేరా సంజీవ్ , మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మౌలాలి , దొప్పలపూడి ఎస్సీ నాయకులు కాలింత రమేష్ , మిక్కిలి జాను , మేకల సురేంద్ర , తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోర్టిఫైడ్ బియ్యంపై అవగాహన

ప్రజాశక్తి - తాడేపల్లి

"ఫోర్టీఫైడ్" రైస్ పై ప్రజలు తాడేపల్లిఎలాంటి అపోహలకు గురికావద్దని భారత ఆహార సంస్థ (ఎఫ్ సి ఐ) కృష్ణ కెనాల్ డిపో మేనేజర్ విమనోహర్, మేనేజర్ క్యూసి రామ్లాబివి తెలిపారు .బుధవారం సాయంత్రం తాడేపల్లి 5,6, సచివాలయాల్లో ఫోర్టీ ఫైడ్ రైస్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బియ్యంతో ఫోర్టీఫైడ్ రైస్ కెర్నల్స్ కలిపి సరఫరా చేయడం ద్వారా పోషక లోపాన్ని నివారించవచ్చని అన్నారు. బియ్యానికి ఐరన్, ఫొలిక్ యాసిడ్, విటమిన్ బి12 వంటి విటమిన్లు పోషకాలను కలిపిన కెర్నల్స్ కేంద్రం అందిస్తుందని అన్నారు. అనంతరం ఫోర్టీ ఫైడ్ రైస్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లో ఓల్టేజ్ సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలంలో లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ చర్యలు తీసుకుందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ సాంబశివరావు తెలిపారు. మండలంలోని గొట్టిపాడు బావి మిట్ట నుండి ఆంజనేయ స్వామి దేవాలయం వెళ్ళే లైన్ అలాగే యన మదల గ్రామం పంచాయతీ నుండి వాటర్ ట్యాంక్ వద్ద 100కేవీఏ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. మండలంలో లోఓల్టేజ్ ఉన్న గ్రామాలను గుర్తించమని వాటిని విడతల వారిగా నిర్మూలిస్తామన్నారు.



ఉండవల్లిలో నిరసన ప్రదర్శన



రాజధాని ప్రాంతం రాయపూడిలో ని సి ఆర్ డి ఎ కార్యాలయం వద్ద సిపిఎం నాయకుల నిరసన

శంకుస్థాపనలతో సరిపుచ్చొద్దు

నిర్మాణాలు పూర్తి చేసి ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలి

రైతుల ప్లాట్లకు రుణ సదుపాయం ఎందుకివ్వరు

అసైన్డ్, జరీబు భూముల రైతుల సమస్యలను పరిష్కరించాలి

ప్రభుత్వం స్పందించకుంటే భవిష్య కార్యాచరణను ప్రకటిస్తాం

ఉండవల్లి - రాయపూడి బైక్ ర్యాలీలో సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- తాడేపల్లి, తుళ్లూరు

శంకుస్థాపనలతో సరిపుచ్చడమే తప్ప రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేసిందేమీ లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు అన్నారు. రాజధానిలో పలు బ్యాంకులకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ శుక్రవారం శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తాడేపల్లిలోని ఉండవల్లి సెంటర్ నుంచి రాజధానిలోని రాయపూడి వద్ద ఉన్న సిఆర్డిఎ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీనీ బాబూరావు ప్రారంభించారు. రాజధాని సమస్యలు పరిష్కరించాలని సిఆర్డిఎ కార్యాలయం ఎదుట సిపిఎం శ్రేణులు నినాదాలు చేశాయి. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వ హయాంలో రాజధాని అమరావతిలో బ్యాంకులు, ఇతర ప్రభుత్వ సంస్థల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయిస్తే పదేళ్ల తర్వాత కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శంకుస్థాపనకు రావడం రాజధానిపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అశ్రద్ధకు నిదర్శనమన్నారు. ఇప్పుడైనా శంకుస్థాపనలతో సరిపెట్టకుండా రాజధాని రైతుల ప్లాట్లకు రుణ సౌకర్యం కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారని, బ్యాంకులు రుణం ఇస్తాయని ప్రచారం జరిగిందని, 18 నెలలు గడిచినా రైతులకు రుణం అందలేదని చెప్పారు. బడా కంపెనీలకు రుణాలిచ్చే బ్యాంకులు భూములిచ్చిన రైతులకు రుణాలు ఎందుకివ్వవని ప్రశ్నించారు. బ్యాంకులతో పాటు కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణాలు పూర్తి చేసి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విభజన చట్టంలోని సెక్షన్ 94(3)ప్రకారం రాజధాని నిర్మాణం బాధ్యత కేంద్రానిదేనన్నారు. రాజధాని నిర్మాణానికి రూ.లక్ష కోట్లు అవుతుందని ముఖ్యమంత్రి చెప్పారని, ప్రపంచ బ్యాంకు, ఏషియన్ బ్యాంకులు అప్పులు ఇచ్చాయని చెబుతున్నారని, అయితే వాటిని తామే తీర్చుతామని కేంద్ర మంత్రి ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వం మూడు రాజధానులంటూ అమరావతిని ముక్కలు చేసి గుర్తింపు లేకుండా చేసిందని, కేంద్ర ప్రభుత్వం పదేళ్లయినా రాజధానికి చట్టబద్ధత ఎందుకు కల్పించడం లేదని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం మెతక వైఖరి వీడి కేంద్ర మంత్రితో రాజధాని సమస్యల పరిష్కారం పై గట్టి హామీ ఇచ్చేలా ఒత్తిడి తేవాలని, అందుకు సిపిఎం కూడా సహకరిస్తుందని అన్నారు. రాజధాని రైతులలో కొందరికి ప్లాట్లు ఇవ్వలేదని, జరీబు, అసైన్డ్ రైతుల సమస్యలతో పాటు కార్మికుల పింఛను పెంపు, పేదలకు గృహ నిర్మాణం తదితర సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటివరకు యువతకు ఉపాధి చూపించే ఒక్క పరిశ్రమ అయినా చంద్రబాబు చూపించగలరా అని ప్రశ్నించారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి మాట్లాడుతూ రాజధానిపై నిధులు, విధులు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. రాజధాని నిర్మాణానికి స్పష్టమైన ప్రకటన చేసి నిధులు రప్పించాలని, రైతులకు ప్లాట్లు చూపించ, ప్లాట్లను అభివృద్ధి చేయాలని కోరారు. అధికారులు స్పందించకపోతే భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ, నాయకులు ఎం.భాగ్యరాజు, బి.వెంకటేశ్వర్లు, వి.వెంకటేశ్వరరావు, పి.బాబురావు, వి.దుర్గారావు, ఇ.రామారావు, ఆర్వి రాఘవయ్య, ఎస్కె పీరుసాహెబ్, కె.ఈశ్వర్ రెడ్డి, టి.భక్తిరెడ్డి, రామకృష్ణ, కె.మేరీ, డివి భాస్కర్రెడ్డి, వై.బర్నబాసు, పి.కృష్ణ, సంసోను పాల్గొన్నారు.



సి ఆర్ డి ఎ కమిషనర్ కె కన్నబాబుకు అర్జీ ఇస్తున్న సిపిఎం నాయకులు సి హెచ్ బాబురావు, వై నేతాజీ,ఎం రవి తదితరులు

పొగాకు రైతులకు త్వరలో సొమ్ము చెల్లింపు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రాష్ట్రంలో నల్లబర్లీ పొగాకు కూటమి ప్రభుత్వం రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ఇప్పటి వరకు దాదాపు రూ.93 కోట్లు జమ చేశారని, మిగిలిన రైతుల ఖాతాల్లో కూడా డబ్బులు పడతాయి అని ఎవరు ఆందోళన చెందవద్దని గుంటూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కల్లూరి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు జమ కావల్సిన రూ.46 కోట్ల 30 లక్షలు రైతుల ఖాతాలో వేయాలని రెండు వారాల నుండి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్, వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుంటూరు జిల్లా కలెక్టర్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే,మార్క్ఫెడ్ మేనేజర్ నరసింహ రెడ్డి రైతులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని కోరామన్నారు. మార్క్ఫెడ్ ఎం.డి ఒక వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తాను హామీ ఇచ్చారని, బుధవారం రూ. యాభై కోట్లు జమయ్యాయని మిగిలినవి రెండు రోజుల్లో జమవుతాయన్నారు.

వృత్తి పన్ను చెల్లించే వారి ఇ-ఫామ్ నమోదు చేయండి

అసిస్టెంట్ కమిషనేర్ ఆర్ శ్రీదేవి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

వృత్తిపన్ను చెల్లిపుందారులకు ఇఫామ్ రిజిస్ట్రేషన్ నమోదు చేయాలని అసిస్టెంట్ కమిషనర్ ఆర్ శ్రీదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆమె సత్తెనపల్లి వ్యాపారస్తులు వత్తిపన్ను చెలింపుదారులు ప్రతినెలా చెల్లించే ప్రొఫషనల్ పూర్తి వివరాలు తెలియజేశారు. ఆధార్, పాన్, బ్యాంకు వివరాలు ఇఫార్మ్ రిజిస్ట్రేషన్ నమోదు చేయాలని తెలిపారు. వివరాలకు అసిస్టెంట్ కమిషనర్ ఆర్ శ్రీదేవి సెల్ 9959888626, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ కె సుజాత సెల్ 9966294956 నంబర్ లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాల్సిందిగా ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

రూ.92 వేలు సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం విజయపురిసౌత్ లోని దేశవరపు క్యాంపు తండాకు చెందిన రమావత్ కోట్యా కు ఇటీవల ఆటో ప్రమాదం జరిగి తీవ్ర గాయాలయ్యాయి.సర్జరీ అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా రూ.92 వేలు మంజూరయ్యాయి.బుధవారం మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి చెక్కును బాధితుడు రమావత్ కోట్యా కు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.దారు నాయక్,విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి,పాత్లావత్ రాంచంద్ నాయక్,మత్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు,ఎరిపల్లి వెంకటేశ్వర్లు,ఆడెపు కోటయ్య,గంటా ధనుంజయరావు,మస్తాన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

ప్రజాశక్తి - దుర్గి

ప్రజల సమస్యలు పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తు న్నట్లు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. మాచర్ల పట్టణ నెహ్రూనగర్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో వివిధ సమస్యలపై ప్రజల అర్జీలు సమర్పించగా, వాటిని పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. సామాజిక పింఛన్లు, వైసీపీ హయాంలో జరిగిన భూ దందాలు, భూమి వివాదాలు, పొలం పట్టాదారు పాసుపుస్తకాలు, పట్టణంలో డ్రైనేజీ, రోడ్లు వంటి సమస్యలపై దాదాపు 50 మంది అర్జీలను అందించారు. ఆంజనేయస్వామి దేవస్థానం మాన్యభూమిని పరిరక్షించాలని ఆర్యవైశ్యులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన సమ గ్ర దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని రెవిన్యూ అధికా రులను ఆదేశించారు.

లింగ సమానత్వంపై అవగాహన

ప్రజాశక్తి - చేబ్రోలు

గ్రామాల్లో జెండర్ సమానత్వం పై నాలుగు అంశాలతో ప్రజలకు నెల రోజులు పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వెలుగు ఎపిఎం శ్రీలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన చేబ్రోలులో జాతీయ ప్రచారం జెండర్ సమానత్వం కార్యక్రమాన్ని భారీ ర్యాలీ, మానవహారం ఏర్పాటు చేసి, ప్రతిజ్ఞలు చేసి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తహశీల్దార్ కె.శ్రీనివాసశర్మ, ఎంపీడీవో టి.ఊహారాణి, ఎస్ఐ కె.ఈశ్వరరావు పాల్గొన్నారు. సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు వారానికి ఒక నేపథ్య అంశంతో జండర్ సమానత్వం పై నాలుగు వారాలపాటు ప్రతిరోజు స్వయం సహాయక సంఘ సభ్యులకు, విద్యార్థులకు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆర్థికసహకారులుగా మహిళల పాత్ర, పురుషులతో సమానముగా సమాన అవకాశాలు కల్పించటం, మహిళలు మరియు బాలికలు మరింత భద్రంగా మరియు స్వేచ్ఛగా ప్రయాణించే , పరిస్థితులు కల్పించటం , మహిళలు చేస్తున్న చెల్లింపు లేని సంరక్షణ మరియు గఅహపనుల చుట్టూ ఉన్న ,సామాజిక నియమాలను సవాలు చేసి మహిళల పని భారం తగ్గించడం అనే నాలుగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు ఎం సి ఓ ఎస్ బి ఎం జి ప్రసాద్ , డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

రావిపాడులో 'రైతన్నా మీకోసం'

ప్రజాశక్తి - పెదనందిపాడు

బుధవారం మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం రైతన్న మీకోసం హౌస్ హోల్డ్ సర్వే కార్యక్రమంలో రావిపాడు గ్రామంలో పర్యటించి రైతులను రారాజుగా చేయడానికి ప్రభుత్వం చేపట్టే ఐదు సూత్రాలు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల ప్రోత్సాహం, అగ్రిటెక్ వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగం విస్తరణ, ప్రభుత్వం నుంచి రైతులకు మద్దతు మొదలగు ఐదు సూత్రాలను ప్రతి రైతు కుటుంబాలను సర్వే చేసి వారికి తెలియజేస్తున్నారని తెలిపారు. అదే విధంగా పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కలిపి 5836 మంది రైతులకు రూ.3 కోట్ల 97 లక్షల 40 వేలు జమైందని తెలియజేశారు. అదే విధముగా రబీ సీజన్లో రైతులు సాగు చేసిన పంటలు యొక్క వివరాలు ఈ క్రాప్ బుకింగ్ చేపించుకోవాలని రైతులు కు తెలిపినారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యానవన సహాయకుడు జి.ఏనోస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి - పొన్నూరు

జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ పిజిఎన్ ప్రసూన బుధవారం పొన్నూరు ప్రాజెక్టులోని దండమూడి గ్రామం అంగన్వాడి కేంద్రంతో పాటు పట్టణంలో పలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాలలో చిన్నారుల హాజరు,మెనూ పట్టిక తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాలతో పాటు కేంద్రాలను బలోపేతం చేసేందుకు సిబ్బంది కృషి చేయాలని సూచించారు. పొన్నూరు ప్రాజెక్ట్ సిడిపిఓ ఉమామహేశ్వరి, సూపర్వైజర్ కుమారి, నగరాజకుమారి, అంగ న్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



బిటి, డొంక రోడ్డులకు శంకుస్థాపన చేసిన శ్రీఅనిత

బీటీ రోడ్డు, డొంక రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి -దుగ్గిరాల

తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత అన్నారు. మంగళగిరి ఎమ్మెల్యే, విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో మండలంలోని కంఠంరాజు కొండూరు గ్రామం నుంచి నంబూరు డొంక రోడ్డును కలుపుతూ రూ.4 కోట్ల నాబార్డ్ నిధులతో బుధవారం బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. పల్లె పండుగ ఫేస్-2 లో భాగంగా రూ.12 లక్షల ఉపాధి హామీ నిధులతో మరో డొంకరోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలోని రైతాంగానికి, ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటారన్నారు. ఎంపీపీ షేక్ జబీన్ గ్రామ కార్యదర్శి ఆర్.కిషోర్ కుమార్ తెలుగు దేశం పార్టీ నాయకులు పోసాని అప్పారావు కేసమినేని వాసుబాబు టి.రాంబాబు కే. బుజ్జిబాబు నాగమల్లేశ్వర రావు విఆర్ఓ రత్న కిషోర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ నూతన సర్వీసులు ప్రారంభం

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు ఆర్టీసీ అభివృద్ధికి సమన్వయంతో కషి చేయాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన పొన్నూరు బి తిరు పతి నూతన బస్సు సర్వీసులను జండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పొన్నూరు గ్రామీ ణ ప్రాంతాలలోనూ బస్సు సర్వీసులు నడిపేందుకు తన వంతు కషి చేస్తానన్నారు. జనసేన నేత వడ్రాణం మార్కండేయ బాబు, ఆర్టీసీ డిఎం వెంకటేశ్వరరావు, కమిషనర్ ఎం.రమేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మాచవరంలో 'రైతన్నా మీకోసం'

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు మండలం మాచవరం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు ఎం పద్మావతి పాల్గొని రైతులకు ప్రభుత్వం రానున్న అయిదేళ్లలో రైతులు రాజును చేసేందుకు అయిదు విధానములతో కార్యాచరణ అమలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వి రామకోటేశ్వరి, మండల వ్యవసాయ అధికారి రాజవరపు వెంకటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణ అధికారి ఐ శ్రీకాంత్, వి ఎ ఎ ఎస్ ప్రవల్లిక, ఎంపీఈఓ సురేష్ బాబు పాల్గొన్నారు.

ప్రగడ కోటయ్యకు నివాళి

ప్రజాశక్తి - పొన్నూరు

చేనేత ఉద్యమ నాయకుడు ప్రగడ కోటయ్య 30వ వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని వీవర్స్ కాలనీలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ సజ్జ రవీంద్రబాబు మాట్లాడుతూ మద్రాసు లో చేనేత టెక్స్ టైల్స్‌లో ఉద్యోగం చేస్తూ చేనేత కార్మికుల కోసం నిరంతరం పోరాటం చేసిన యోధుడిగా కొనియాడారు. ఉప్పు సత్యాగ్రహ పోరాటంలో గాంధీజీతో కలిసి పోరాటం చేశారన్నారు. శాసనసభ్యుడిగా రాజ్య సభ సభ్యుడిగా సేవలందించటంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి నూలు, రంగులు, రసాయనాలు రేట్లు



మాట్లాడుతున్న డాక్టర్ సజ్జా రవీంద్రబాబు

సబ్సిడీలో ఇవ్వాలని ఎన్నో ఉద్యమాలు చేసిన యోధుడు కొనియాడారు. బిజెపి నాయకుడు ఆరే వెంకట్రావు, పూలా సుబ్రహ్మణ్యం, ఎం.రమేష్ బాబు, బాలాజీ, చేనేత నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉప విద్యాశాఖ అధికారి శాంత కుమారి

ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - చేబ్రోలు

ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలని, ఏకాగ్రతతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెనాలి ఉప విద్యాశాఖ అధికారి ఎం.శాంత కుమారి పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. బుధవారం నారా కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తెనాలి ఉప విద్యాశాఖ అధికారి సందర్శించారు. 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు మోటివేషన్ కల్పించారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించడానికి విద్యార్థులకు పలు సూచన చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి మంచి ఫలితాలు సాధించడానికి వంద రోజులు ప్రణాళిక అమలు పరచాలని అన్నారు. సి, డి గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని చెప్పారు. పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు తెలిపారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు డిబేటు క్విజ్ విజేతలకు బహుమతులు అందజేశారు.

నీటి సంరక్షణపై ఎన్ఎస్ఎస్ అవగాహన

ప్రజాశక్తి - పొన్నూరు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల చేబ్రోలు ఎన్ఎస్ఎస్ యూనిట్ స్పెషల్ క్యాంపు సందర్భంగా వెల్లలూరు గ్రామంలో చివరి రోజు నీటి సంరక్షణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖ రిటైర్డ్ డైరెక్టర్ ఎ. వర ప్రసాదరావు జలసంరక్షణపై అవగాహన కల్పించారు. నీటిని పొదుపుగా వాడకపోతే భవిష్యత్తులో తీవ్ర నీటికరువు వచ్చే ప్రమాదం ఉందనీ, నీటి వనరులను తల్లిలా గౌరవించాలని తెలిపారు. ఎం.సుధాకర్, ఎన్ఎస్ఎస్ స్టేట్ కోఆర్డినేటర్, ఎన్ఎస్ఎస్ ప్రాధాన్యతను వివరించారు. ముగింపు సమావేశంలో వెల్లలూరు గ్రామసర్పంచ్ ఇక్కుర్తి మల్లికార్జున రావు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీదేవి, గ్రామ ఉప సర్పంచ్ సూదా అంకమ్మరావు, ఎంపీటీసీ అంబటి రాఘవయ్య, విద్యా కమిటీ చైర్మన్ లు నాగరాజు, కొసనా శ్రీనివాసరావు, సూదా వసంత్, గూడపాటి కాళేశ్వరరావు, గ్రామ పెద్దలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఆహారం కలుషితమై ముగ్గురికి అస్వస్థత

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు పట్టణంలో 26వార్డులో బుధవారం ఆహారం కలుషితమై ముగ్గురు వ్యక్తులు అనారోగ్యానికి పాలయ్యారు. సమాచారం అందుకున్న కమిషనర్ ఎం. రమేష్ బాబు, తహశీల్దార్ మహమ్మద్ జియాఉల్ హక్ సాంఘిక సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగి వైద్య సిబ్బంది సలహాలు సూచనలు పాటించాలన్నారు. వార్డులో శానిటేషన్ అమలు చేయాలన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వారిపై కేసు

ప్రజాశక్తి - తాడికొండ

రేకుల షెడ్డు ను కూల్చి తనను కులం పేరుతో దూషించారంటూ రిటైర్డ్ ఏఎస్ఐ తోడేటి పోలరాజు ఫిర్యాదు మేరకు రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. తాడికొండ గ్రామానికి చెందిన తోడేటి పోలరాజు పోలీసు శాఖలో పని చేసి పదవీ విరమణ అనంతరం స్థానిక అడ్డరోడ్డు సెంటర్లోని పున్నమ్మ చెరువుకు సమీపంలో 2016లో మదర్ తెరిసా స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించారు. తనకు చెందిన రేకుల షెడ్డును రియల్ ఎస్టేట్ వ్యాపారులైన ఎర్రం శెట్టి రవి, అద్దంకి శ్రీకష్ణ యాదవ్, ఈడే మురళీకృష్ణ సెప్టెంబర్ 26న కూల్చి వేశారు. ప్రశ్నించిన పోలరాజుపై దౌర్జన్యానికి దిగి, బెదిరించి కులం పేరుతో దూషించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నికల్లు డోర్ నెం. 4-15 గుర్రం రంగారావు గారి కుమారుడు గుర్రం మోహిత్ సూచన మేరకు 25-11-2025న నా యొక్క క్లయింటు అయిన గుర్రం మోహిత్ అరండల్ పేట జిరాక్స్ సెంటరునందు ఒరిజినల్ వీలునామా పేపర్లను జిరాక్స్ కాపిలు తీయించుకొని వారి స్వగృహానికి మోటరు సైకిలుపై వెళ్ళుచుండగా సదరు ఒరిజినల్ వీలునామా కాగితములు కలిగిన బ్యాగ్ పోయినది. సదరు బ్యాగ్ నందు వీలునామా కాగితములు మరియు ఇతర ముఖ్యమైన కాగితములు కలవు.

కావున పై తెలిపిన ఒరిజినల్ వీలునామా కలిగిన బ్యాగ్ దొరికినవారు ఈ క్రింది అడ్రసుకు గాని, నా క్లయింటుకి గాని అందజేగలరు, అందజేసిన యెడల తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
K.L Ganesh Raghavendra
Advocate
Cell: 7893115011.

పేరు మార్పు

ప్రస్తుతానికి రికార్డు ప్రకారం ఉన్న పేరు మల్లీనేని భవాని శంకర్ క్రొత్తగా మారుస్తున్న పేరు మలినీడి భవాని శంకర్ తల్లిదండ్రుల నుంచి వచ్చిన పేరు మలినీడి భవాని శంకర్. అయితే ఆధార్ లో తప్పుగా మల్లీనేని భవాని శంకర్ అని నమోదయింది. అన్ని సర్టిఫికెట్లలో కూడా ఇదే పేరు వచ్చింది. కనుక ఈ పేరును మల్లీనేని భవాని శంకర్ కాకుండా **మలినీడి భవాని శంకర్** గా పిలుచుటకు మార్చుకొనుట నిమిత్తం.

మలినీడి భవాని శంకర్,
తండ్రి మలినీడి శ్రీనివాసరావు
డోర్.నెం. 6-50, పసుమర్రు గ్రామం,
చిలకలూరిపేట మండలం, పల్నాడు జిల్లా.
సెల్ నెం. 9030931598.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

H.M.O.P.No. 129/2025

బొజ్జ కార్తిక్ కుమార్, S/o బొజ్జ పెంచలయ్య, హిందు, వయస్సు 26 సం॥, నివాసం డోర్ నెంబర్ 12/189, ఈశ్వర్ రెడ్డినగర్, ప్రొద్దుటూరు టౌన్ మరియు మండలం, కడప జిల్లా. **...పిటిషనర్**

Vs

గొల్ల రాజేశ్వరి @ బొజ్జ రాజేశ్వరి, W/o బొజ్జ కార్తీక్ కుమార్, D/o గొల్ల వెంకటరావు వయస్సు 26 సం॥రాలు, హిందూ, నివాసం డోర్ నెంబర్ 6/75, ధరణి కోట విలేజ్, అమరావతి మండల్, గుంటూరు జిల్లా. **...రెస్పాండెంట్**

నోటీస్

పై నెంబరులోని పిటిషన్, రెస్పాండెంట్ అయిన నీ పైన పై కోర్టు యందు సంసారానికి రమ్మని పై పిటిషన్‌నూ దాఖలు చేసియున్నారు. అట్టి పై పిటిషన్‌నూ నికూ ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు యందు 31.12.2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు హాజరు కావలెను. అట్లు లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 13.12.2025

//By Order of the Court//
T.PADMAJA, M.Com., LLM.,
Advocate,
PRODDATUR.

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.పి. నెం. 69/2025

Between:-

గురజాల సుభాని ... పిటిషినర్

1) రుద్రపాటి వీరా నాగయ్య
2) శెట్టి సుబ్బారావు
3) అప్పాల సీతరామయ్య
4) మండవ చిరంజీవి
5) దంతాల శ్రీనివాసరావు
6) కొండపాటూరు అంకినీడు
7) ఇస్లావత్ రామ్ ఝ
8) అఫిషయల్ రిసీవర్ ... రెస్పాండెంట్లు

మా క్లయింట్ మీ పై వేసిన ఐ.పి.నెం.69/2025 ది.19-12-2025న వాయిదా అయి ఉన్నది. మీరు ఉదయం 10:30 ని॥లకు గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారు కోర్టునకు స్వయంగా గాని, లేదా మీ యొక్క వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనగలరు. లేని యెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుములంగా తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:19-12-2025

కోట. శ్రీనివాసరావు,
దేవరకొండ మోయిజ్
పిటిషనర్ తరుపు న్యాయవాదులు, గురజాల.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి, డాక్యుమెంట్ నెం: 2531/1968.

గుంటూరు జిల్లా, మంగళగిరి టౌన్, పెద కోనేరు స్ట్రీట్, డోర్ నెం: 1-1418 రు వాస్తవ్యులు **మల్లెల చిన్న గోపయ్య** గారి కుమారుడు మల్లెల నాగేశ్వర రావు, వయస్సు 59 సం॥లు వారి ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా యొక్క క్లయింట్ **మల్లెల నాగేశ్వర రావు** ది. 18-11-2025 వ తేదిన జీరాక్స్ నిమిత్తం మంగళగిరి కొత్త బస్టాండ్ వద్ద గల జీరాక్స్ షాపునకు వచ్చి చూడగా నా యొక్క బ్యాగ్ లో గల నా క్లయింట్ తండ్రి మల్లెల చిన గోపయ్య పేరున గల ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. సదరు డాక్యుమెంట్ **నెం. 2531/1968**, ది.06-12-1968న SRO మంగళగిరి నందు రిజిస్టర్ కాబడినది. సదరాస్తి పొన్నెకల్లు కాపురస్తులు వంటిపులి రామయ్య గారి కుమారులు వెంకయ్య, కోటీశ్వర రావు గార్ల వద్ద నుంచి కొనుగోలు వలన సంక్రమించినది. సదరు డాక్యుమెంట్ ది. 18-11-2025వ మంగళగిరి కొత్త బస్టాండ్ వద్ద గల జీరాక్స్ షాపు నందు పోయినది సదరు డాక్యుమెంట్ కోసం ఎంత వెతికనను దొరకలేదు.

షెడ్యూలు :- గుంటూరు డిస్ట్రిక్టు మంగళగిరి సబ్-రిజిస్ట్రారు వారి యిలాకా, గుంటూరు జిల్లా పరిషత్తు లోను, మంగళగిరి పంచాయితీ సమితిలోను, మంగళగిరి పంచాయితీ యేరియాలో యీ రోజున నీకు విక్రయించిన స్థలంకు, మంగళగిరి.

గ్రామ ఒకటవ వార్డులో హద్దులు:-

తూర్పు : మల్లెల వెంకటేశ్వర్లు వగైరాల స్థలం, గం॥ 5 లు మీ 4.550 లు

దక్షిణం : మల్లెల వెంకటేశ్వర్లు వగైరాల స్థలం మాణిక్యమ్మ నడవ స్తలం గం॥ 11 లు మీ 10.00 లు

పడమర : కొండవాగు గం॥ 5 లు మీ 4.550 లు

ఉత్తరం : వంటిపులి ఆదెమ్మ యిల్లు స్థలం గం॥ 11 లు మీ 10.00 లు

ఈ హద్దుల మద్య చ. గం॥ 0.55లు చ.మీ.46.2 లు ఖాళీస్తలం మాత్రం.

కావున సదరు డాక్యుమెంట్ ఎవరికైనను దొరికినచో 7 రోజులలో ఈ క్రింది అడ్రెస్ నకు తెలియపరచగల రు. అట్లు కానీ పక్రమములో ఎవరైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో మెము తీసుకొను చర్యలకు మీరే బాధ్యులు,

బుల్లా చందు, B.A., LL.B.
బుల్లా రమేష్ బాబు,B.A., LL.B.
అడ్వకేట్ నోటరీ,
గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం: 5-517, రాజీవ్ సెంటర్, మంగళగిరి,
గుంటూరు జిల్లా,
సెల్ నెం: 9394076578

మంగళగిరి
తారీఖు: 26-11-2025

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) సత్తెనపల్లి వారి కోర్టులో

ఐ ఎ నెం **1787/2024** ఓ ఎస్ నెం **627/2024**

బిట్వీన్:

ఇనుమెళ్ళ అన్నపూర్ణమ్మ. ...వాది

మరియు

నిడమానూరి అచ్చయ్య వగైరాలు

టూ

1) నిడమానూరి అచ్చయ్య తండ్రి వీరాస్వామి (లేటు) డోర్ నెం 34- 52- 67 ఆర్టీసీ కాలనీ, సాయిబాబ టెంపుల్ రోడ్డు గుంటూరు

2) గొల్లపల్లి నాగలక్ష్మి భర్త శ్రీనివాసరావు డోర్ నెం 3-4-34, నియర్ ఓల్డ్ సుగాలీ కాలనీ, సత్తెనపల్లి , పల్నాడు జిల్లా ...ప్రతివాదులు

పై నెంబరు దావాలో ప్రతివాదులకు ఎన్ని సార్లు కోర్టు నుండి నోటీసులు, సమన్లు పంపినను వారు సదరు అడ్రసులో ఉండి కూడా ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేస్తున్నందున శ్రీ కోర్టు వారు మీయొక్క హాజరు నిమిత్తం ది 10-12-2025 వతేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా తేదీ 10-12-2025న ఉదయం 10-30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగాగాని, న్యాయవాది ద్వారాగాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియపరచుకోగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపర చటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేదీ 10-12-2025

ఇట్లు
బగ్గి నరసింహారావు
ఎం.ఎ.ఎల్.ఎల్.ఎం
వాది తరుపు న్యాయవాది, సత్తెనపల్లి
సెల్ నెం.9849366715

ప్రకటన

గుంటూరుజిల్లా, కాకుమాను మండలం, కొండపాటూరు గ్రామ కాపురస్తురాలు యర్రాకుల యల్లమందయ్య గారి భార్య యర్రాకుల అంజలి ద్వారా సంజాయిష పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లైంట్ అయిన యర్రాకుల అంజలి గారి తల్లి గారు తాటి యల్లమందయ్య గారి భార్య తాటి సామ్రాజ్యం గారు ది.11-10-1989 సంవత్సరములో తన మైనరు కుమారుడైన తాటి సాంబశివరావుకు గార్డియనుగా వుండి పల్లపాడు గ్రామపంచాయతీ సర్వే నెం. 27/3ఎ1 రు లో య. 1.75 సెంట్లు కొనుగోలు చేసి ఉన్నారు. సదరు తాటి సాంబశివరావు గారు మరణించినాడు. సదరు ఆస్తి విషయమై తాటి సామ్రాజ్యం గారు పై నా క్లైంట్ అయినా యర్రాకుల అంజలి గారిపై తాటి సాంబశివరావు గారి భార్య అయిన తాటి శంకరమ్మ వగైరాల వారు భాగ పంపిణీల కొరకు గుంటూరు ఫస్ట్ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దావా వేసినారు. ఓ.ఎస్.నెం.534/2005 నా క్లైంటు ఆమె తల్లిగారు గెలిచినారు. అదేవిధంగా ఆస్తి విషయమై కోర్టు వారు భాగ పంపిణీలు చేయనందువలన గుంటూరు 3వ అడిషనల్ జిల్లాకోర్టును ఆశ్రయించినారు. కేసు నెం. ఎ.ఎస్ 5/2008. సదరు కోర్టు వారు లోయరు కోర్టు తీర్మానాన్ని బలపరుస్తూ భాగ పంపిణీలు చేయమని సదరు కోర్టు వారు ఆర్డరు వేసినారు. కావున సదరు 1వ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఈ.పి.నెం.92/2014లో సదరు ఆస్తిని నా క్లైంట్ అయినా యర్రాకుల అంజలి గారికి మరియు వారి తల్లి గారైన తాటి సామ్రాజ్యం గారికి సదరు జిల్లా కోర్టు అమీనా గారైన శ్రీ కె.వి.సి.జి.సూరి గారు సదరు షెడ్యూల్డ్ ఆస్తిని పరిశీలించి కోర్టు ఆర్డర్ ప్రకారం డి.హెచ్.ఆర్ అయిన మా క్లయింట్‌కు స్వాధీనం చేసియున్నారు . అప్పటినుండి మా క్లైయింట్లు ప్రభుత్వం వారి శిస్తులు వగైరాలు చెల్లించుకుంటూ యున్నారు . ఇటీవల కాలంలో నా క్లైంట్ తల్లి గారైన తాటి సామ్రాజ్యం గారు మరణించినారు. సదరు డి.నెం.27/3ఎ1, 27/3ఎ3 లో య.1.76 సెంట్లలో మింజు మలె భాగపంపిణీలు అనంతరం య.1.30 సెంట్లు నా క్లైంటు అమ్మజూపగా కొనుగోలు చేయుటకు కస్తమర్లు వచ్చుచున్నారు. సదరు ఆస్తి విషయమై ఒరిజినల్ దస్తావేజు 10-11-2025వ తేదీన గొడవర్రు నుండి చేబ్రోలు రిజిస్ట్రారు ఆఫీసుకు బైకుపై వచ్చు చుండగా మార్గమధ్యంలో జారిపోయినది. కావున దస్తావేజు గురించి దారిలో వెతికిన విచారించిన ప్పటికీ దొరకలేదు.సదరు దస్తావేజును ఎవరైన అన్యాక్రాంతము చేసినచో అది చెల్లనేరదు. సదరు ఒరిజినల్ దస్తావేజు దొరికిన యెడల ఏవైనా ఆక్షేపణలు ఉన్న యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించగలరు. అట్లు కాక అన్యాక్రాంతము చేసినచో నా క్లైంట్ తీసుకునే సివిల్ క్రిమినల్ చర్యలకు మీరే బాధ్యులగుదురు.

ఇట్లు
తాడి బోయిన శ్రీనివాసరావు,
అడ్వకేట్ & నోటరీ
చేబ్రోలు గ్రామం & మండలం,
గుంటూరు జిల్లా.
సెల్ నెం : 9985037928, 9848597853.



లీగ్ దశకు వాలీబాల్ పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో జరుగుతున్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాలల వాలీబాల్ పోటీలు రెండోరోజైన బుధవారం లీగ్ దశకు చేరాయి. చలపతి ఇంజినీరింగ్ కళాశాలపై యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్టు విజయం సాధించగా, ఆర్.విఆర్ జూనియర్ కళాశాలపై ధనలక్ష్మి కళాశాల జట్టు గెలుపొందింది. ఏపిఆర్.డిసి నాగార్జునసాగర్ జట్టుపై కృష్ణవేణి డిగ్రీ కళాశాల జట్టు, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలు గెలుపొందాయి. పోటీలను కృష్ణవేణి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కోమటి నాసరయ్య, శ్రీ చైతన్య కళాశాల డీన్ కృష్ణ, లక్ష్య కళాశాల డైరెక్టర్ హరిబాబు, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈదర అదిబాబు, ఎం.ఆర్.కె సతీష్‌బాబు పర్యవేక్షించారు.



29, 30 తేదీల్లో పల్నాడు బాలోత్సవం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు బాలోత్సవం ఆధ్వర్యంలో ఈ నెల 29, 30 తేదీల్లో 3వ పిల్లల పండగను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పల్నాడు బాలోత్సవం కమిటీ అధ్యక్ష కార్యదర్శులు షేక్.మస్తాన్ షరీఫ్, కట్టా కోటేశ్వరరావు తెలిపారు. నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అంతరించిపోతున్న దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ చిన్నారులలో సృజనాత్మకత, దేశభక్తి, అభ్యుదయ భావాలు ఇముడింపజేసేందుకు పల్నాడు బాలోత్సవం పిల్లల పండుగను నిర్వహిస్తున్నామన్నారు. పల్నాడు రోడ్డులోని ఎస్.ఎస్.ఎన్ కళాశాలలో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న పోటీల్లో పల్నాడు జిల్లా వ్యాప్తంగా 200కు పైగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరీలలో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కోలాటం శాస్త్రీయ నృత్యం, లఘు నాటికలు, బుర్రకథ, విచిత్ర వేషధారణ లాంటి మొత్తం 69 అంశాలలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ పోటీలకు విద్యార్థులు సివిల్ డ్రస్సులలో రావాలన్నారు. కార్యక్రమానికి నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పట్టణ ప్రముఖులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ పోటీలకు ఇప్పటికే రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. పల్నాడు బాలోత్సవం కోశాధికారి కోయా రామారావు, కమిటీ సభ్యులు నెల్లూరు బ్రహ్మయ్య, కోటా సాయి కుమార్ పాల్గొన్నారు.

రాజ్యాంగ పీఠిక పఠనంతో ప్రతిజ్ఞ

- ఘనంగా రాజ్యాంగ దినోత్సవం
- విద్యార్థులకు బహుముఖ పోటీలు, మాక్‌పార్లమెంట్ నిర్వహణ



పల్నాడు కలెక్టరేట్‌లో విద్యార్థులతో మాక్ పార్లమెంట్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా విలేకర్లు

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. రాజ్యాంగ విశిష్టత, హక్కులు, తదితర అంశాలపై



నరసరావుపేటలో విద్యార్థులతో కలిసి ర్యాలీలో ఎమ్మెల్యే

చర్చించారు. ఇందులో భాగంగా **నరసరావుపేట**లోని కలెక్టరేట్‌లో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. నియోజకవర్గ స్థాయి పోటీల్లో విజేతలు ఇందులో పాల్గొన్నారు. గవర్నర్‌గా విద్యార్తిని పి.శృతి, స్పీకర్‌గా ఎస్.ప్రభావతి, ముఖ్యమంత్రిగా వి.మరియబాబు, ఉపముఖ్యమంత్రిగా డి.జయదీప్, హోం మంత్రిగా పి.ప్రసన్న, ఐటి, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా ఎస్.రాకేష్, టూరిజం మంత్రిగా ఎ.జాహ్నవి, వ్యవసాయ మంత్రిగా కె.శాంతి, ప్రతిపక్ష నాయకునిగా షేక్ నశ్రీన్, ప్రతిపక్ష ఎమ్మెల్యేలుగా షేక్ బషీరున్నిసా, బి.తేజ, టి.సాయికృష్ణ, అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఎన్.భార్గవ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ సూరజ్ గనోరే మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు, ప్రభుత్వ యంత్రాంగం పని తీరు పట్ల అవగాహన కల్పించడం కోసం ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో డిఆర్.ఓ మురళి, డిఇఓ ఎల్.చంద్రకళ, డివైఇఓ సుభాని, ఎఎం ఓ.పూర్ణ, రిసోర్స్ పర్సన్స్ షేక్ అయేషా సుల్తానా పాల్గొన్నారు. దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోదా రమేష్ కుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆమోద వజ్రోత్సవ ర్యాలీ నిర్వహించగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడారు. ఎస్ఎస్ అండ్ ఎన్ కళాశాల నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలేసి నివాళులర్పించారు. దేశానికి అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఎన్ఈసి కాలేజీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయవాది టి.అమూల్య, మైండ్ విజన్ వేణుగోపాల్ మాట్లాడారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన చారిత్రక దినమని, రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడుకోవడంతో పాటు విధులను సక్రమంగా నిర్వర్తించడం ప్రతి భారత పౌరుని బాధ్యతని చెప్పారు. కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ చక్రవర్తి, సెక్రటరీ ఎం.రమేష్ బాబు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, విభాగాధిపతి డాక్టర్ వై.అంకిరెడ్డి పాల్గొన్నారు. పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గడియార స్తంభం సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. **అచ్చంపేట**లో అంబేద్కర్ విగ్రహానికి దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కన్వీనర్ సందెపోగు అశోక్ నివాళులర్పించారు. బ్లూ బెల్స్ హైస్కూల్‌లో ఎస్సై ఎం.వెంకటేష్ మాట్లాడారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. స్కూల్ డైరెక్టర్ బి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ వై.మేరీ శ్రీలత పాల్గొన్నారు. **చిలకలూరిపేట**లోని శాఖా గ్రంథాలయంలో జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో రాజ్యాంగంపై క్విజ్ పోటీ నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ పూర్వపు కార్యదర్శి జంపని భాస్కరరావు బహుమతులు ప్రదానం చేశారు. ఎఎంజీ



మాచర్లలో విద్యార్థికి బహుమతి అందిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్

హైస్కూల్, ఆర్వీఎస్ (ఇంగ్లీష్ మీడియం) హైస్కూల్, ప్రసన్న లక్ష్మి హైస్కూల్ విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. **ఈపూరు**లో మండల పరిషత్ కార్యాలయం వద్ద కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ అభివృద్ధి బోర్డ్ డైరెక్టర్ ఆర్.జగ్గారావు, తహసిల్దార్ మాట్లాడారు. పలు కార్యాలయాలు, పాఠశాలల్లో రాజ్యాంగ ఆమో దినోత్సవం నిర్వహించారు. **మాచర్ల**లో మండల న్యాయ సేవ కమిటీ ఆధ్వర్యంలో చక్రధర్ డిగ్రీ కళాశాలలో న్యాయ అవగాహన నిర్వహించారు. మాచర్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించినటువంటి ప్రాథమిక హక్కులను కాపాడుకొనుటకు రాజ్యాంగం న్యాయస్థానాల ద్వారా పౌరులకు అవకాశం కల్పించిందని చెప్పారు. మాజీ ప్రభుత్వ సహా న్యాయవాది జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వరకట్నం తీసుకున్నా, ప్రోత్సహించినా నేరమన్నారు. అనంతరం విద్యార్థులుకు బహుమతులు అందించారు. న్యాయవాదుల సంఘం కార్యదర్శి పి.అనిల్ కుమార్, కళాశాల కరస్పాండెంట్, న్యాయవాది కుర్రి సాయి మార్కొండ రెడ్డి పాల్గొన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్లో అర్బన్ సి. ఐ టీ.వెంకటరమణ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. ఎస్సై బి. అనంతకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ షేక్ మదర్ సాహెబ్, కమిషనర్ డి.వేణుబాబు ప్రతిజ్ఞ చేశారు. **దుర్గి**లోని జెడ్‌పి పాఠశాలలో హెచ్‌ఎం సిహెచ్ హనుమంతరావు ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్రానికి సంబంధించిన 30 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రదర్శన ఏర్పాటు చేసిన పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రమాదేవి, అబ్బాస్‌ను అభినందించారు. **పెదకూరపాడు**లో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బి.రాంగోపాల్రావు మాట్లాడారు. **రెంటచింతల**లోని గిరిజన పాఠశాల ప్రిన్సిపల్ సింహాద్రి మోహన్ ఆధ్వర్యంలో పాఠశాల నుండి బస్టాండు సెంటరు వరకు జాతీయ జెండాతో ర్యాలీ, మానవహార నిర్వహించారు. విద్యార్థులతో రాజ్యంగ పీఠిక చదివిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. మంచికల్లు గ్రామంలో జెడ్‌పి పాఠశాలలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ విశేషంగా ఆకట్టుకుంది. ఎంఎల్ఆర్ ఫౌండేషన్ మేనేజర్ కళ్యాణ్ ప్రసంగించారు. **రొంపిచర్ల**లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, కార్యాలయాల్లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. **నత్తెనవల్లి** మండలం నందిగామలో ఎంపిడిఓ బండి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ప్రతిజ్ఞ



పిడుగురాళ్లలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

చేయించారు. గ్రామ సచివాలయం గోడలపై భారత రాజ్యాంగ పీఠికను, భారత రాజ్యాంగ మూల స్తంభాలైన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం ప్రాధాన్యత ల గురించి తెలియజేస్తూ చిత్రపటాలను వేయించారు. సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి మాట్లాడారు. మండల పరిషత్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ విజయ సుందర్ దాస్, నందిగామ పంచాయతీ కార్యదర్శులు కుంభా వెంకటేశ్వర్లు చిలువూరి కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు. **వినుకొండ**లోని శ్రీరామ పబ్లిక్ స్కూల్లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు శావల్యాపురం శాఖ మేనేజరు వి.శివకృష్ణ, గ్రంధాల అధికారి ఆర్ శ్రీనివాసరావు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగంపై చిత్రలేఖనం, డిబేట్, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఎన్ఎస్పి కాలనీలోని జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులతో నమూనా ఎన్నికలను నిర్వహించారు. హెచ్‌ఎం సిహెచ్ వీరప్పయ్య పర్యవేక్షించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల చేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. మాల మహానాడు కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళులర్పించారు. **అమరావతి**లో అంబేద్కర్ విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్మెంట్ మాజీ ఐఎఎస్ బి.రాజు హాజరై మాట్లాడారు. దేశంలో భిన్నమైన జాతులు అభ్యున్నతి కోసం, ప్రజాస్వామ్యాన్ని రక్షించటం కోసం రాజ్యాంగం ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, లౌకికతత్వాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. డి.దేవరాజు, జెపి సురేష్, టి.వర్మ, రోశయ్య, భాగ్యరాజు, కిరణ్, రమేష పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. **పిడుగురాళ్ల**లో పోలీస్ స్టేషన్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పూలమాలేసి నివాళులర్పించారు. రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం,సౌభ్రాతత్వం వంటి విలువలను అందించిందని కొనియాడారు. **యాడ్లపాడు**లో సెయింట్ ఆన్స్ పాఠశాలలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ రోజా సిస్టర్ మాట్లాడారు. జెడ్‌పి పాఠశాలలో రాజ్యాంగంపై వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.



వినుకొండ



రెంటచింతల మండలం మంచికల్లు జెడ్‌పి పాఠశాలలో మాక్ పార్లమెంట్



అమరావతిలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డుల ప్రదర్శనలో విద్యార్థులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య పిలుపునిచ్చారు. బుధవారం వడ్డేశ్వరం కేబీ భవన్ (ప్రజా సంఘాల కార్యాలయం)లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. సమావేశానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు అధ్యక్షత వహించారు. కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రచార ఆర్భాటాలు తప్ప చేసిందేమీ లేదన్నారు. ఇటీవల అకాల వర్షాలు, భారీ వర్షాలు కురిసి రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తుపాను వచ్చిన సందర్భంలో పంటలు నష్టపోయిన



సమావేశంలో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

రైతులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టలేదని విమర్శించారు. 30శాతం పంటలు నష్టపోతేనే పంటల బీమా చేస్తామనడం సరైన పద్ధతి కాదన్నారు. రైతులను ఆదుకుంటానికే తమ ప్రభుత్వం ఉందని ప్రగల్బాలు పలికిన కూటమి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ఒక్క గింజ కూడా కొనలేదని ఆయన విమర్శించారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉన్న ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకొనకపోగా, నరేంద్ర మోడీ విధానాలను అవలంబిస్తూ రైతులను మోసం చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతులంతా ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ జనవరి 29, 30, 31, ఫిబ్రవరి 1 తేదీలలో దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఏఐకేఎస్ ఆధ్వర్యంలో గుంటూరులో ఆత్మీయ సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ , రైతు సంఘం జిల్లా నాయకులు కాజా వెంకటేశ్వరరావు, కొర్రపోలు ఈశ్వరరెడ్డి, వల్లూరు భారతి, బిక్కి శ్రీనివాసరావు, ఇమ్మడి రామారావు, ప్రసాద్, మాధవరెడ్డి, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గానికి నష్టం కలిగించే లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి నష్టం కలిగించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో మంగళగిరి పట్టణ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. సమావేశానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలాజీ అధ్యక్ష వహించారు. రామారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి కార్మికుల హక్కులను హరించే విధంగా ఉందన్నారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలిచిన తర్వాత ప్రధాని మోడీ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసే విధంగా



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు

కేంద్ర ప్రభుత్వం ఉందని అన్నారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు మంత్రి నారా లోకేష్ ఇచ్చినా హామీ మేరకు ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. 20,000 మందికి ఇవ్వవలసి ఉండగా కేవలం 3000 మందికి మాత్రమే పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే విధంగా పని గంటలను 13 గంటలు పెంచడాన్ని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం కన్నా దూకుడుగా ప్రజా వ్యతిరేక విధానాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకు వెళుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఆధ్యాత్మిక భావ జాలాన్ని పెంచేందుకు సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని విమర్శిం చారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి వి.వి.జవహర్‌లాల్, సిపిఎం సీనియర్ నాయకులు జె.వి.రాఘవులు, పిల్లలమర్రి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు టి.శ్రీరాములు, ఎం.నాగేశ్వరావు, జె.బ్రాహ్మణి, ఎం.చంద్రారావు, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాయికుమార్

మలినేనిలో ఏఐ వర్క్‌షాప్

ప్రజాశక్తి - గుంటూరు

మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో ఐఐసీ 8.0 ఆక్టివిటీస్‌లో ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ అండ్ ఇండస్ట్రీ 4.0 టూల్స్ ఫర్ ఇన్నోవేటర్స్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్స్ వర్కుషాప్‌ని ఏంసిఏ డిపార్ట్మెంట్ వారు బుధవారం నిర్వహించారు. రిసోర్స్ పర్సన్‌గా డేటా పాయింట్ ఐటి అండ్ హార్డ్వేర్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి వేముల సాయికుమార్ వర్కుషాప్‌లో ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌లో ఉపయాగించే టూల్స్‌ని ఎంసిఏ విద్యార్థులకు వివరించారు. మలినేని గ్రూప్ అఫ్ కాలేజీల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు, డైరెక్టర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ఉపయోగాలను తెలియజేశారు.

జెడ్పీ హైస్కూల్లో మాక్ అసెంబ్లీ

ప్రజాశక్తి- తాడేపల్లి

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మాక్ అసెంబ్లీ నిర్వహించారు. విద్యార్థులు స్పీకరు, సీఎం, డిప్యూటీ సీఎం, వివిధ శాఖల మంత్రులు, ప్రతిపక్ష నాయకుడు, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు పాత్రలను ఎంచుకొని మాక్ అసెంబ్లీని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి, పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను, మాక్ అసెంబ్లీ నిర్వహణలో క్రమశిక్షణతో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. మాక్ అసెంబ్లీ నిర్వహణ ద్వారా పాల్గొన్న విద్యార్థులే కాక అందరికీ అసెంబ్లీ పట్ల ప్రత్యక్ష అవగాహన, రాజ్యాంగం పట్ల ఆసక్తి కలగడం ఎంతో ఉపయోగకరమన్నారు.

12న జిల్లా కలెక్టరేట్‌ల వద్ద అంగన్వాడీల నిరసనలు

ప్రజాశక్తి - గుంటూరు

ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా డిసెంబర్ 12న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరుగుతున్న నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమణ తెలిపారు. బుధవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.జ్ఞానప్రసూనకు యూనియన్ నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జి. రమణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన 42 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను ఇంత వరకూ అమలు కాలేదన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, అంగన్‌వాడీలకు టిఏ డిఏల బిల్లులు సకాలంలో ఇవ్వాలని, సెంటర్ నిర్వాహణ కోసం ప్రభుత్వం ఇస్తానన్న సెల్‌ఫోన్లు వెంటనే ఇవ్వాలని, సుప్రీం



ప్రాజెక్టు డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కోర్టు తీర్పుల ప్రకారం అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలని తదితర డిమాండ్స్‌తో ధర్నా జరుగుతుందన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఓ.రోజమ్మ, నగర ప్రధాన కార్యదర్శి ఎస్.కె.అస్మత్‌తార, నగర గౌరవ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, అంగన్‌వాడీలు మీనాక్షి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అదనపు పనుల నుండి మినహాయించాలని ఏఎన్ఎంల వినతి



డిఎంహెచ్ఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, ఏఎన్ఎంలు

ప్రజాశక్తి - గుంటూరు

అదనపు పనిభారం తగ్గించాలని కోరుతూ ఎపిఎన్‌జిఓ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ జిఎంసి పరిధిలోని ఏఎన్ఎంలు వారి డిపార్ట్మెంట్ విధులేకాక, మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి అనేక సర్వేలు నిర్వహించాలని మున్సిపల్ అధికారులు ఒత్తిడి తెస్తున్నారని, లేనిచో జీతంలో కోత పెడతామని బెదిరిస్తున్నారని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జోక్యం చేసుకొని అదనపు పనుల నుండి మినహాయించాలని కోరారు. ఇదే విషయంపై గతంలో డిఎంహెచ్ఒకు అనేకసార్లు విన్నవించినప్పటికీ ప్రయోజనం లేదన్నారు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆరాధ్యుల శ్యాంసుందర్ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ షరీఫ్, సిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్పీఎస్ సూరి, కళ్యాణ్ కుమార్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

యమహా ఎక్స్ఎస్ఆర్ 155 బైక్ ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలోని కెఎస్ఆర్ యమహా షోరూంలో నూతన ద్విచక్ర వాహనం ఎక్స్ఎస్ఆర్ 155 సీసీ బైక్‌ను ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మార్కెట్‌లోకి బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెఎస్ఆర్ యమహా కంపెనీ నుంచి కస్టమర్లకు మంచి సర్వీస్ అందిస్తూ అధునాతన మోడల్స్‌ను అందుబాటులోకి తేవటం అభినందనీయమన్నారు. షోరూమ్ అధినేత కనగాల అంకినీడు ప్రసాద్ మాట్లాడుతూ గురువారం ప్రవేశపెట్టిన ఎక్స్ఎస్ఆర్ 155 సీసీ బైక్ లిక్విడ్ కూల్ ఉంటుందని అన్నారు. ప్రత్యేకమైన యాంటీ బ్రేకింగ్ సిస్టం ఉంటుందని బైక్ ప్రత్యేకతలను వివరించారు. కార్యక్రమంలో షోరూం సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కన్న మాస్టారు

చేనేతల ఆత్మబంధువు ప్రగడ కోటయ్య

ప్రజాశక్తి - గుంటూరు

రాజ్యసభ సభ్యులుగా పార్లమెంట్‌లో చేనేతల దుర్భర పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించి, దేశవ్యాప్తంగా చేనేతల కోసం సంక్షేమ చట్టాలు అమలు చేసిన గొప్ప దార్శనికులు ప్రగడ కోటయ్య అని వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కన్నా మాస్టర్ అన్నారు. స్థానిక గుజ్జనగుండ్ల చేనేత భవన్‌లో బుధవారం వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేనేత ప్రగడ కోటయ్య వర్ధంతిని నిర్వహించారు. కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కన్న మాస్టారు మాట్లాడుతూ ప్రగడ కోటయ్య జయంతిని ప్రభుత్వం తరపున నిర్వహించేందుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రకటించటం హర్షణీయం అన్నారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు మాట్లాడారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి క్రాంతికుమార్, పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు, అసోసియేషన్ నాయకులు కస్తూరి రామకృష్ణ, కోట సత్యం పాల్గొన్నారు.




బహుమతులు అందుకున్న విద్యార్థులతో డిఆర్ఓ, డిఇఓ, ఇతర అధికారులు

విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

ప్రజాశక్తి - గుంటూరు

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలో విజేతలైన విద్యార్థులకు బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే.ఖాజావలి, డిఇఓ రేణుక సర్టిఫికెట్లు, మెడల్స్ బుధవారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ భిన్నమతాలు, సంస్కృతులు ఉన్న భారతదేశ ప్రజలందర్నీ ఒక్కతాటి మీద నడిపించటం రాజ్యాంగం వల్లే సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన మాక్ అసెంబ్లీలో పాల్గొన్న 8 మంది జిల్లా విద్యార్థులను డిఆర్ఓ అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఈవోలు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



యుగంధర్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

డాడ్జి బాల్ ఛాంపియన్షిప్‌లో రజితం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

10వ జాతీయ సబ్- జూనియర్ డాడ్జి బాల్ ఛాంపియన్షిప్‌లో తమ విద్యార్థి ఎల్. యుగంధర్ రజిత పతకం సాధించినట్లు ఎస్.ఎస్.ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్. సుధీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 నుండి 17 వరకు గుజరాత్‌లోని పాట్నాలో జరిగిన 10వ జాతీయ సబ్ -జూనియర్ డాడ్జిబాల్ ఛాంపియన్షిప్‌లో తమ కళాశాల యుగంధర్ రాష్ట్ర టీమ్ తరుపున పాల్గొని రజిత పతకం సాధించి కళాశాలకు, రాష్ట్రానికి పేరు తెచ్చాడన్నారు. యుగంధర్‌ను కళాశాల పాలక వర్గ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్-మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎన్. ‍ఽబ్బరాయగుప్తా, జాయింట్ సెక్రటరీ యు.వెంకటఅప్పారావు, పాలకవర్గ సభ్యులు, వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ పి. శ్రీనివాససాయి, వ్యాయమ అధ్యాపకులు డాక్టర్ వై.మధుసూదనరావు, అధ్యాపకులు అభినందించారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

జాతీయస్థాయి హాకీ పోటీలకు నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న మోడీ మనోహర్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కాకర పర్తి శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో జరిగిన 69వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించిన మనోహర్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జనవరిలో రాజ స్థాన్‌లో జరిగే జాతీయస్థాయి హాకీ పోటీలలో పాల్గొంటారని వ్యాయా మ ఉపాధ్యాయులు జి.సాంబశివరావు తెలిపారు. విద్యార్థి మోడీ మనోహర్‌ను సర్పంచ్‌బి.రమాదేవి పలువురు అభినందించారు



ఎంపికైన విద్యార్థితో ప్రధానోపాధ్యాయులు

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

వాసుదైక కుటుంబం (వీకే) యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని మన్నె పుల్లరెడ్డి హై స్కూల్‌లో బుధవారం సైకిళ్లను పంపిణీ చేశారు. పట్టణ, మండలంలోని వివిధ పాఠశాలలలో చదువుతున్న అత్యంత అర్హత కలిగిన 51మంది బాలికలకు సైకిళ్లు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావువీకే ఫౌండేషన్ డైరెక్టర్ జనకి రామారావు రేళ్ళ మాట్లాడారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తకృష్ణమూర్తి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి, టిడిపి పట్టణ అధ్యక్షుడు చెన్నారావు, జిడిసి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ వడ్డవల్లి సర్వేశ్వరరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లను బాధితులకు అప్పగింత

ప్రజాశక్తి సత్తెనపల్లి టౌన్

పట్టణంలో వివిధ ప్రాంతాలలో దొంగతనానికి గురైన మొబైల్స్‌ను బుధవారం పట్టణ డిఎస్పీ మేదరమెట్ల హనుమంతరావు అందించారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తమ సిబ్బంది ఫోన్ లోకేషన్స్ గుర్తించి మొబైల్ దొంగిలించ బడిందా, పోగొట్టుకున్నారా సిఇఆర్ఐ పోర్టల్ ద్వారా రిజిస్టర్ చేసి పోయిన మొబైల్స్‌ను రికవరీ చేయటం జరిగింది అన్నారు. అనంతరం రికవరీ చేసిన 21 మొబైల్స్‌ను బాధితులకు అందచేశారు. ఈ సందర్భంగా పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాస రచన పోటీలలో విజేతలకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఎస్ ఐలు నవీన్ కుమార్ , బి.ఎస్నా పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించండి

సమస్యలు పరిష్కారానికి 12న చలో కలెక్టరేట్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మల్లీశ్వరి అన్నారు. బుధవారం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పిడి ఉమాదేవికి వినతిపత్రం అందజేశారు. మల్లీశ్వరి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు గౌరవ వేతనంతో విశేష సేవలు అందిస్తూ చాలీచాలని వేతనంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని, సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలన్నారు. సమ్మె ముగింపు సందర్భంగా అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని ఇచ్చిన మినిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 4687 మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీఓ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ 1810 మినీ సెంటర్లను అర్హత లేదంటూ మార్చకపోవడాన్ని విమర్శించారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని,పదోన్నతి విషయంలో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. సెంటర్ నిర్వహణకు ఇచ్చిన ఫోన్ పనిచేయక పోవడంతో ఫేస్ యాప్, ఆన్లైన్ వర్క్ చేయటానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఆయా సమస్యలు పరిష్కారం కోసం వచ్చే నెల 12న యూనియన్ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ చేపడతామన్నారు.



పిడి ఉమాదేవితో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

పేదల్ని ఆదుకోవడంలో ప్రత్యేక చొరవ చూపండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

దేశంలోని ప్రఖ్యాత కార్పొరేట్ కంపెనీలు ప్రజారోగ్య రక్షణ అంశాలతోపాటు, పేదల్ని ఆదుకోవడం, వారికి చేయూత అందించడంలో ప్రత్యేక చొరవ చూపాలని, ప్రజల కష్టార్జితం నుంచే తమకు లాభాలు వస్తున్నాయనే నిజాన్ని కార్పొరేట్ కంపెనీలు గ్రహించాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం ఆయన ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలుతో కలిసి స్థానిక ఆసిస్ట్ కార్యాలయంలో ఐటీసీ, ఆసిస్ట్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఘన, ద్రవ్య వ్యర్థాల ప్లాంట్ నిర్వహణ, చెత్త సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ..హరి తాంధ్రప్రదేశ్ సాధనలతో భాగంగా వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి, తిరిగి వినియోగించుకోవడంపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు. రోజూ సేకరించే చెత్తను ఎప్పటికప్పుడు జిందాల్ ప్లాంట్ కు తరలిస్తున్నామన్నారు. పీ4లో ప్రతి కార్పొరేట్ సంస్థ భాగస్వామి అయితే, ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతా యని తెలిపారు. ప్రజలు వ్యర్థాల నిర్వహణను బాధ్యతగా భావించాలని ఎంపీ లావు కృష్ణదేవ రాయలు అన్నారు. తడి, పొడి చెత్తను విడగొట్టి పారిశుధ్యకార్మికులకు అందించాలన్నారు. వ్యవసాయరంగం పై ఎక్కువ లాభాలు పొందుతున్న ఐటీసీ సంస్థ రైతులకు అండగా నిలవాలని తెలిపారు. కార్యక్రమంలో అసిస్ట్ సే వ సంస్థ నిర్వాహకులు జాస్టి రంగా రావు, జాస్టి కిన్ను, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, ఐటీసీ అధికారులు బాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


ప్రజాశక్తి - పెదకూరపాడు

అర్హులందరికీ సంక్షేమ పథకాల అందిస్తున్నామని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. బుధవారం మండలంలోని తాళ్లూరులో శ్రీధర్ పర్యటించారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందకపోతే మరల దరఖాస్తు చేసుకోవచ్చనన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలలో దూసుకుపోతోందన్నారు. గ్రామ నాయకులు చిర్రా సుబ్బారెడ్డి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట టిడిపి జిల్లా కార్యదర్శి అర్తిమల రమేష్, మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, తాళ్లూరు గ్రామ టిడిపి అధ్యక్షులు జంగాల ప్రసాదు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

కృష్ణారెడ్డి భౌతిక కాయానికి ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి - రెంటచింతల

మండల పరిధిలో రెంటాల గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, నీటిపారుదల శాఖ మాజీ అధ్యక్షులు చేరెడ్డి కృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం ఆయన భౌతికకాయానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో శిల్పారామం చైర్మన్ మంజులా రెడ్డి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



కృష్ణారెడ్డి భౌతికకాయం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే

విద్యార్థులకు బహుమతి ప్రదానం

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా ప్రభుత్వ వైద్యశాల ఆర్థోపెడిక్ డాక్టర్ అప్పికట్ల ప్రవీణ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. సత్తెనపల్లి పట్టణంలోని చిన్న మసీద్ దగ్గర ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో నాసాలో ప్రతిభ కనబరిచి ఆవిష్కరణలు చేసిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి వున్న ప్రతిభను గుర్తించి వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకం అన్నారు. నాసా లాంటి కార్యక్రమాలు విద్యార్థుల ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. శ్రీ చైతన్యస్కూల్ ఏజీఎం అంజయ్య, అప్పాజీ, కోఆర్డినేటర్ కెఎస్ఆర్, స్కూల్ ప్రిన్సిపాల్ అంజలి, డీన్ జోసెఫ్, ఇన్చార్జి రవికాంత్, నాసా ఇంచార్జి పుష్పాంజలి, ఉపాధ్యాయులు, స్వీటీ, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని సత్తెనపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ ఎం.హనుమంతరావు అన్నారు. మండల కేంద్రంలోని ముప్పాళ్ల పోలీసుస్టేషన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను.పెండింగ్‌లో ఉన్న వివిధ కేసులు, స్టేషన్ రికార్డులు, రిజిస్టర్లు, స్టేషనరీ, లాకప్ రూమ్, ఆస్తి పట్టికలు, కేసు ప్రాపర్టీ, స్టేషన్ ప్రాంగణం పర్యవేక్షణ వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల మాదల గ్రామంలోని ముస్లిం కాలనీలో రెండు గ్రూపులు పరస్పర దాడులు చేసుకున్నాయనీ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముస్లిం కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించి మారణాయుధాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసామన్నారు. ఈ సందర్భంగా రెండో గ్రూపు గ్రామం వదిలి వెళ్ళడం జరిగిందనీ తక్షణమే లొంగిపోవాలన్నారు. చట్టానికి ఎవరూ అతీ తులు కాదనీ, చట్టం ద్వారా చర్యలు తీసుకుని కోర్టులో ప్రవేశపెడతామన్నారు. లొంగిపోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయనవెంట సత్తెనపల్లి రూరల్ సిఐ కిరణ్, ఎస్ఐ అనిల్‌కుమార్, పోలీసు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

ఈపూరు ఎస్ఐగా వేణుగోపాల్

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు ఎస్సైగా కె.వేణుగోపాల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాజుపాలెం ఎస్సైగా పని చేస్తూ బదిలీపై ఈపూరు వచ్చారు. ఇప్పటివరకు ఈపూరు ఎస్సైగా పని చేసిన యం ఉమామహేశ్వరరావు బదిలీపై నరసరావుపేట మహిళా పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న వేణుగోపాల్

ఆరోగ్య కేంద్రానికి వైద్యురాలు నియామకం

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎండి జనరల్ మెడిసిన్ వైద్యురాలు షేక్ నగీన బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడ పరిసర ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలుగా పని చేశానని పీజీ వైద్య విద్యను పూర్తి చేసుకుని ఈపూరుకు వచ్చినట్లు ఆమె తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న షేక్ నగీనా



సిద్దు మారుతాచార్యులను సత్కరిస్తున్న అతిథులు

నంది అవార్డు అందుకున్న సిద్ధాంతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

వడ్రంగి, శిల్పకళా రంగంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో విశిష్ట కృషి చేసినందుకుగాను తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్థాయిలో నంది అవార్డు, ప్రశంసా పత్రాన్ని గోవిందపురం గ్రామానికి చెందిన సిద్ధాంతి బ్రహ్మశ్రీ సిద్దు మారుతాచార్యులు అందుకున్నారు. ఆదివారం జరిగిన అంతర్జాతీయ తెలుగుభాషా సాహితీ సాంస్కృతిక నంది అవార్డులు, కృష్ణారావు శత జయంతి 2025- 2026 జాతీయ పురస్కారాల ప్రధానోత్సవంలో అవార్డును తీసుకున్నట్లు తెలిపారు. బ్రహ్మశ్రీ పి.రాజ్‌కుమార్, పి.వెంకటేశ్వరరావు, కళాస్రవంతి కార్యదర్శి నారాయణరావు విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధక్షులు పి.కోటేశ్వరరావు కళాస్రవంతి సంస్థ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి టి.నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.



బిందుసేద్యం గురించి రైతులకు వివరిస్తున్న అధికారులు

బిందు సేద్యంతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో బిందు సేద్యం విధానంలో పంటలు సాగు చేస్తున్న రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారని సూక్ష్మ సేద్యం జిల్లా అధికారి సిహెచ్. ఆంజనేయులు అన్నారు. బుధవారం పల్నాడు జిల్లాలో బిందు, తుంపర సేద్యం విధానంలో సాగు చేస్తున్న పంటలను ఆయన పరిశీలించారు. 90శాతం రాయితీతో అందిం చిన డ్రిప్పుతో సులభతరం గా బంతిపూలు, కరివేపాకు సాగు చేస్తున్న విధానం పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. బిందు సేద్యం విధానంలో సాధారణం కంటే అధిక దిగుబడులు సాధిస్తున్నామని రైతులు అధికారులకు తెలిపారు.

నేడు కస్తల గ్రామంలో ఎమ్మెల్యే పర్యటన

ప్రజాశక్తి-అచ్చంపేట

నియోజవర్గంలోని సమస్యలను తెలుసుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వంద రోజులు 100 గ్రామాల కార్యక్రమంలో భాగంగా గురువారం అచ్చంపేట మండల పరిధిలోని కస్తాల గ్రామంలో పర్యటించనున్నట్లు స్థానిక తెదేపా నాయకులు తెలిపారు. ఉదయం 10 నుండి సాయంత్రం 6గంటల వరకు గ్రామంలో పర్యటిస్తారని మండల కన్వీనర్ నందిగామ ఆశీర్వాదం తెలిపారు.







ఏపీఎస్పీలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న కమాండెంట్, తాడేపల్లిలో మాట్లాడుతూ పోతురాజు, దుగ్గిరాలలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక ఆరవపటాలములో భారత రాజ్యాంగ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ కె.నగేష్‌బాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ డి.ఆశీర్వాదం, అసిస్టెంట్ కమాండెంట్ వెంకటేశ్వరరావు, హనుమంతు, యు.రవి, బెటాలియన్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వైయస్సార్సీపి ఆధ్వర్యంలో

స్థానిక అంబేద్కర్ సెంటర్లో వైఎస్ఆర్‌సిపి పట్టణ అధ్యక్షుడు ఆకురాతి రాజేష్ ఆధ్వర్యంలో నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి డి.వేమారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాలి వెంకటకృష్ణ, జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి, మంగళగిరి పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలు సంకే సునీత, కట్టిపోగు చక్రవర్తి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి

గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్ స్వచ్ఛంద సంస్థ, చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో డోలాస్‌నగర్ ఎంపీపీ పాఠశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవ ఆమోద వేడుక నిర్వహించారు. బాలల పార్లమెంట్ పిల్లలచే డా. బి. ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించార. గుడ్ షెఫర్డ్ సిబ్బంది అత్తోట పోతురాజు మాట్లాడారు. కార్యక్రమంలో బి.సుజాత, స్కూల్ ప్రధానోపాధ్యాయులు శేషుకుమారి, ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్, శ్రీనివాసులు రెడ్డి, బాలల పార్లమెంట్ పిల్లలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని నారాకోడూరు గ్రామపంచాయతీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కార్యక్రమంలోని ప్రముఖులు పూలమాలలు వేశారు. గ్రామ సర్పంచ్ వెలగా సాంబశివరావు అధ్యక్షతనలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఊహరాణి రాజ్యాంగ పీఠికను చదివి అందరికీ వినిపించారు. మండలపరిషత్ అభివృద్ధి అధికారి అధికారి టి .ఊహారాణి, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.రవిశంకర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాకోడూరు ప్రధాన ఉపాధ్యాయులు ఎం. ఏడుకొండలు మాట్లాడారు. కార్యక్రమంలో చేబ్రోలు పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, నారా కోడూరు పంచాయతీ కార్యదర్శి గోపిశెట్టి రవితేజ, ఆర్ఐ శ్రీనివాసరావు , ఎంసిఓ ఎస్.బి.ఎం.ప్రసాద్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని

స్థానిక గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ అధికారి నంద్యాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ దళిత నాయకుడు గోళ్ళ శ్యామ్, కంతేటి యలమందయ్య హాజరయ్యారు. సామాజిక వేత్త, ఎంపీపీ ఎస్ ఎల్ ఈ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కొల్లిపర ఆనందరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లింగంగుంట కిషోర్, బి.ప్రవీణ్, బి.శరత్ బాబు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

స్థానిక శాంతిపేటలో గల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ పూలమాల వేసి ఘన నివాళిని అర్పించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అందించారు..

మండలపరిషత్ కార్యాలయంలో

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగా ఆమోద దినోత్సవాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి వెంకటేశ్వర్లు, ఏఓ రవిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

రాజ్యాంగంలో హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉన్నాయని దేశ పౌరుడిగా దేశానికి ఉపయోగపడాలని సర్పంచ్ బాణావత్ ఖుషి భాయ్ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం నుండి స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఐ.సునీత, ఈఓపిఆర్‌డి జవహర్‌లాల్ నెహ్రూ, ఎంఈఓ కాజా శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు జయరత్న రాణి, స్థానిక నాయకులు వల్లూరు నరసింహారావు, పటాన్ జున్ను ఖాన్, కొంగర జోగేంద్ర ప్రసాద్, బాణావత్ వెంకటేశ్వర నాయక్ తదితరులు పాల్గొన్నారు.



దత్తు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఘనంగా ఆర్.వి.దత్తు వర్ధంతి

ప్రజాశక్తి - మంగళగిరి

నియోజకవర్గ ప్రజానీకానికి ఏ కష్టం వచ్చినా వారికి మాజీ పిసిసి సభ్యులు దివంగత రంగిశెట్టి విజయ దత్తు అండగా నిలిచేవారని తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు అన్నారు. ఆర్.వి.దత్తు 19వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, మాజీ జడ్పిటిసి సభ్యురాలు ఆకుల జయ సత్య మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర, సుఖమంచి గిరి, టిడిపి సీనియర్ నేత తోట సాంబశివరావు, నాయకులు రావుల శ్రీనివాసరావు, ఇండ్ల సత్యం, బత్తుల గణపతి నాయుడు, ఇండ్ల శంకరరావు, ఆకుల ఉమా మహేశ్వరరావు, సాయినాథం శ్రీనివాసరావు, కట్టా దుర్గారావు, పిల్లి సంపత్, రంగిశెట్టి పెద్దబ్బాయి, రంగి శెట్టి శ్రావణ్, గోపి, మంగళగిరి శ్రీను, అడిగొప్పుల వెంకటేష్, పనిధపు మల్లేశ్వరరావు, మలబంటి నాని తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం పున: నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - చేబ్రోలు

నారాకోడురు గ్రామంలో శ్రీ గంగా పార్వతి సమేత గణపలింగేశ్వర స్వామి దేవస్థానం పున: నిర్మాణంకు శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి వి నరసింహారావు, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, గ్రామ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాల రాజ్యాంగాలకన్నా మనదే మిన్న : జస్టిస్ రామకృష్ణ ప్రసాద్

ప్రజాశక్తి - ఏఎన్‌యు

భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్నిటిలోకి అత్యంత గొప్పదని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం ఉదయం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో 75 వసంతాల రాజ్యాంగంపై ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేశారు. రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎంతో దృఢమైనదని వివరించారు. రాజ్యాంగాన్ని సవరించే విషయంలో పార్లమెంటు యొక్క అధికారమేమిటో కేశవానంద భారతి కేసు ఒక మలుపురాయిగా మిగిలిపోతుందన్నారు. మాజీ ఉపకులపతులు విజయ నారాయణ రెడ్డి, హరగోపాల్ రెడ్డి, రిజిస్ట్రార్ రంగయ్యలు అందించిన జ్ఞానాన్ని భవిష్యత్తు తరాలకి అనగా నేటి విద్యార్థులకి అందించటానికి తాము సిద్ధంగా ఉన్నామని ఈ అవకాశాన్ని ఈ న్యాయ విద్యార్థులు ఉపయోగించుకోవచ్చని తెలియ



మాట్లాడుతున్న జస్టిస్ రామకృష్ణ ప్రసాద్

జేశారు. వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె.గంగాధర్, రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఎం.సత్యనారాయణమూర్తి, రెక్టార్ ప్రొఫెసర్ ఆర్ శివ రామ ప్రసాద్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వీరయ్య, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ లింగరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు హైకోర్టు న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు, వర్సిటీ న్యాయ సలహాదారు మరియు హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు.

సికె జూనియర్ కళాశాలలో గ్రీన్ బోర్డుల ఏర్పాటు



గ్రీన్ బోర్డు ఏర్పాటు చేసిన రోటరీ క్లబ్ సభ్యులు

ప్రజాశక్తి - మంగళగిరి

రోటరీ ఇంటర్నేషనల్ ఏడు ప్రాధాన్యత అంశాల్లో ఒకటైన ఎడ్యుకేషన్, లిటరసీలోభాగంగా మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సీకే జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయులకు, విద్యార్థుల కోసం ఆధునాతన, సౌకర్యవంతమైన గ్రీన్ బోర్డులను అందించింది. ఈ మేరకు బుధవారం ఉదయం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కళాశాలలో ఏర్పాటుచేసిన గ్రీన్ బోర్డులను లాంఛనంగా ప్రారంభించారు. మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షుడు ప్రెగడ రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పీడీజీ అన్నె రత్నప్రభాకర్, పీడీజీ ఎస్.రవి (కర్నాటక), కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గంజి చిరంజీవి, డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్ ఇసునూరి చంద్రమోహన్, రోటరీ క్లబ్ కార్యదర్శి పారేపల్లి నిరంజన్ గుప్తా, కోశాధికారి కేవీఎస్ ప్రకాశరావు, సర్వీసు ప్రాజెక్టు డైరెక్టర్ చనుమోలు గోపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అత్తోట రతన్ బాబు, రొటేరియన్లు కాపరౌతు సుందరయ్య, వడ్లమూడి శ్రీనివాసరావు, తుల్లిమిల్లి రామకృష్ణ, జొన్నాదుల బిక్షారావు, రావెల శ్రీనివాసరావు, కె.శివరామరాజు అధ్యాపక బఋందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. సుమారు రూ.40 వేల వ్యయంతో చేపట్టిన ఈ సర్వీసు ప్రాజెక్టుద్వారా అధునాతన, సౌకర్యవంతమైన గ్రీన్ బోర్డుల ఏర్పాటుతో కళాశాలలోని సుమారు 200 మంది విద్యార్థులకు లబ్ధిచేకూరుతుంది.



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

358వ రోజుకు చేరిన కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు 358వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయకులు కె.స్టీవెన్, షేక్ సుభాని, వై.రమాదేవి, ఎం.శివకుమారి ప్రారంభించారు. దీక్షల్లో సందం దేవారాజ్, వేముల లక్ష్మి, దామవరపు సువర్ణ, వేము రిబ్కా, ఎం.శారదా కూర్చున్నారు. కార్యక్రమంలో గురవయ్య, నాగేశ్వరావు, సుబ్బారావు, వై.సాంబ శివరావు, అంకయ్య, ఆశీర్వాదం, ఇశ్రాయిల్, సూర్యప్రకాష్, శారమ్మ, వెంకటరత్నం, నాగమల్లీశ్వరి, బేబీ పాల్గొన్నారు.


సిఆర్‌డిఎ కార్యాలయాన్ని సందర్శించిన మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలోని సిఆర్‌డిఎ ప్రధాన కార్యాలయాన్ని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం సందర్శించారు. శుక్రవారం అమరావతిలో పలు బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణ పనుల శంకుస్థాపనకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రానున్నారు. ఈ నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లను మంత్రి పర్యవేక్షించారు. కార్యక్రమ వివరాలను కమిషనర్ కె.కన్నబాబు మంత్రికి వివరించారు.

కొత్త రెడ్డిపాలెంలో క్రిస్టమస్ స్టార్ ఏర్పాటు

ప్రజాశక్తి - చేబ్రోలు



మండలంలోని కొత్త రెడ్డిపాలెంలో తెలుగు బాప్టిస్ట్ చర్చి దగ్గర సంఘస్తులు బుధవారం క్రిస్మస్ స్టార్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘ కాపరి కె.జయన్న మాట్లాడుతూ ఈ నెలరోజులు ప్రత్యేక ప్రార్థనలను, క్రీస్తు జన్మదినం డిసెంబర్ 25 వరకు భక్తిశ్రద్ధలతో 9 ఆత్మ ఫలాలతో ఏసుక్రీస్తును ఆరాధిస్తూ ప్రార్థనలు జరుపుకుంటామని తెలిపారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రాష్ట్ర ప్రజలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఆదుకోవడమే కూటమి ప్రధాన లక్ష్యమని కృష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక సంజీవినిలా ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

సచివాలయాల పర్యవేక్షణ అధికారిగా విష్ణువర్ధన్ రావు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

గ్రామ వార్డు సచివాలయాల పర్యవేక్షణ అధికారి (మండల డిప్యూటీ ఎంపీడీవో)గా కొల్లి విష్ణువర్ధన్‌రావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్‌డి సిహెచ్.వెంకటేశ్వర్లు, మండల ప్రజా పరిషత్ సూపరింటెండెంట్ రవిబాబు విష్ణువర్ధన్ రావు ఆయన స్వాగతం పలికి సత్కరించారు. క్రింద స్థాయి నుంచి మండల స్థాయి అధికారిగా స్థానాన్ని అధిరోహించిన విష్ణువర్ధన్ రావు సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. విష్ణువర్ధన్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ప్రజా ప్రతినిధులను, అధికారులను, సచివాలయ సిబ్బందిని కలుపుకొని ప్రజల సహకారంతో మండల గ్రామ వార్డు సచివాలయాల అభివఅద్ధికి నిత్యం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయా గ్రామానికి చెందిన సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌విఆర్ జెసి అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు



ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకట శ్రీనివాస్ వీసంకు అన్నామలై యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. శ్రీనివాసు ' ఎ డీప్ లెర్నింగ్ అప్రోచ్ ఫర్ మల్టీ ఎట్రిబ్యూట్ ఫేషియల్ రికగ్నిషన్ : ఎక్స్‌ప్రెషన్, జెండర్ అండ్ ఏజ్ ' అనే అంశంపై అన్నామలై యూనివర్సిటీకి చెందిన డాక్టర్ సుబన్.ఆర్, ఆర్‌అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి సిఎస్‌ఈ విభాగాధిపతి డాక్టర్ జి.రామమోహన బాబు పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసుకు కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

సెయింట్ ఆన్స్‌లో రాజ్యాంగ దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి నులకు రాజ్యాంగ ఆమోదంపై రాతపరీక్ష నిర్వహించారు. ప్రథమ స్థానంలో నిలిచిన ఎస్. అరుణశ్రీ, ఎన్.హేనా, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన వి.సుష్మ, కె.పూజ, పి.సిరిలకు మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు చేతులమీదుగా బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా రావెల కిషోర్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగం గురించి తెలుసుకొని ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.సంధ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బహుమతులు అందుకున్న విద్యార్థులతో రావెల కిషోర్‌బాబు

టిజెపిఎస్ కాలేజీలో ...

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కాలేజిలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు రాజ్యాంగం విధులు, విధానాలు, హక్కులు, నైతిక విలువలు గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహిం చారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం హాజరై దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశానికి దిశా నిర్దేశంలేని స్థితిలో రాజ్యాంగం ద్వారా దారి చూపిన ఘనత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు దక్కుతుందన్నారు. భారత దేశంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రాజ్యాంగం విధి విధానాల గురించి తెలుసుకోవాలని చెప్పారు. కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకులు మేజర్ పి.కుమార్‌రాజ ప్రసంగించారు. అనంతరం విద్యార్థులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బివిహెచ్.కామేశ్వరశాస్త్రి, గుంటూరు ఎన్‌ఎస్‌ఎస్ నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమ అధికారి ఆర్.జయశైలజ మరియు ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సెక్రెటరీ, ప్రిన్సిపాల్, అధ్యాపకులు

జెడ్పీ స్థాయి సంఘ అజెండాకు తిరస్కారం

15 నాటికి విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ : చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన జరిగిన 1వ స్థాయి సంఘ సమావేశంలో ప్రతిపాదించిన అజెండాలోని అన్ని ప్రతిపాదనలనూ హాజరైన సభ్యులు అందరూ ఏకగ్రీవంగా తిరస్కరించారు. గత రెండు సంవత్సరాలుగా తాము ఇచ్చిన బిల్లులను ఆమోదించకుండా, మా మండలాల్లో వేరే వారికి ఫండింగ్ ఇవ్వటాన్ని నిరశిస్తూ అజెండాను తిరస్కరిస్తున్నట్లు చైర్‌పర్సన్‌కు లేఖ అందచేశారు. మొదటి స్థాయి సంఘ సమావేశంలో దీంతో ప్రతిపాదనలు ఏవీ ఆమోదం పొందలేదు.సమావేశంలో నర్సరావుపేట, అమరావతి, మేడికొండూరు, నాదెండ్ల జెడ్పీటిసిలు చిట్టిబాబు, ఈడ్పుగంటి కరుణకుమారి, కందుల సిద్దయ్య, కాట్రగడ్డ మస్తాన్‌రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఏటా పదో తరగతి విద్యార్థులకు ఇస్తున్న స్టడీ మెటీరియల్‌ను ఈ ఏడాది డిసెంబర్ 15 నాటికి విద్యార్థులకు అందించటానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగిన రెండోస్థాయి సంఘం కోరం లేక నిర్వహించలేదు. 4వ స్థాయి సంఘంలో విద్య, వైద్యం సంబంధిత అంశాలపై సభ్యులు చర్చించారు. తెనాలి జెడ్పీటిసి పిల్లి ఉమాప్రణతి అధ్యక్షతన 5వ స్థాయి సంఘంలో స్త్రీ శిశు సంక్షేమంపై చర్చించారు. బత్తుల అనురాధ అధ్యక్షతన 6వ స్థాయి సంఘ సమావేశం జరిగింది. 7వ స్థాయి సంఘం సమావేశంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు. 3వ స్థాయి సంఘ సమావేశం కూడా కోరం కాకపోవటంతో నిర్వహించలేదు.

భార్య ఆత్మహత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

భార్యపై గృహ హింసకు పాల్పడుతూ, ఆమెను ఆత్మహత్యకు ప్రేరేపించిన భర్తకు యావజ్జీవ కారాగార శిక్ష, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ గుంటూరు ఒకటవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి వీఏఎల్ సత్యవతి బుధవారం తీర్పు చెప్పారు. భర్త, అత్త, ఆడపడుచు వేధింపులకు పాడుతున్నారని, భరించలేక పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసి, చికిత్స పొందుతూ గృహిణి మృతి కేసులో ప్రాసిక్యూషన్ నేరాన్ని రుజువు చేయడంతో న్యాయమూర్తి భర్తకు జీవిత ఖైదు విధించారు. మేడికొండూరు పరిధిలో 2015లో నమోదు అయిన కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సిరిపురం గ్రామంలో కె.ఆదిలక్ష్మి భర్త హరికృష్ణ వేధించి, కత్తితో దాడి చేసి తీవ్ర గాయాలకు గురిచేశాడని ఫిర్యాదు చేసింది. ఆమె అత్త మరియు ఆడపడుచు కూడా ఆమెను వేధించేవారని పేర్కొంది. వారు వేధింపులను భరించలేక బాధితురాలు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా చికిత్స పొందుతూ 2015 మార్చి 10న ఆదిలక్ష్మి మృతి చెందింది. ఈ కేసులో హరికృష్ణతో పాటు మృతురాలి అత్త, ఆడపడుచు సామ్రాజ్యం, సాంబమ్మపై కూడా కేసు నమోదు అయింది. కేసును విచారించిన న్యాయస్థానం హరికృష్ణను దోషిగా నిర్ధారించి జీవిత ఖైదు విధించింది. ఎపిపి వి.వి.అశోక వాణి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. డిఎస్‌పి బి.శ్రీనివాసరావు విచారణ అధికారిగా వ్యవహరించగా సిఐలు నరసింహారావు, నాగూర్ మీరా దర్యాప్తులో పాల్గొన్నారు.



గుంటూరు కలెక్టరేట్ వద్ద ధర్నాలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు



పల్నాడు జిల్లా నరసరావుపేటలో ర్యాలీలో కార్మిక, రైతు సంఘాల నాయకులు

లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందే

గుంటూరు, పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టరేట్ ఎదుట కార్మిక, రైతు, ప్రజాసంఘాలు ధర్నా, ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు : లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని కార్మిక, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్మిక వర్గం సంక్షేమాన్ని కార్పొరేట్లకు తాకట్టు పెడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాల స్థానంలో లేబర్‌కోడ్‌లు తెచ్చిందని విమర్శించారు. కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్, మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్దుల్ సలీం, ఐఎఫ్‌టియూ న్యూ రాష్ట్ర కార్యదర్శి జె.కిషోర్‌బాబు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ జి.రమణ తదితరులు ప్రసంగించారు. కార్మికుల అంగీకారం లేకుండానే ఏకపక్షంగా కేంద్రం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్‌కోడ్‌లను తెచ్చిందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ రైతాంగ పోరాటానికి మోడీ క్షమాపణ చెప్తూ పంటలకు గిట్టుబాటు ధరచట్టం చేస్తానని ఇచ్చిన హామీ 5 ఏళ్ళు గడిచినా అమలు చేయలేదని అన్నారు. తక్షణమే గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు, పంట రుణాలు, పంట నష్టపరిహారం ఇతర ప్రభుత్వ సదుపాయాలు కల్పించి, ఆదుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కేవైసీ పేరుతో తొలగించిన 26 లక్షల కార్మికులను తక్షణం పునరుద్ధరించి, సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని, ఉపాధిహామీ కార్మికులకు రోజు వేతనం రూ.600 చెల్లించాలని, పట్టణాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని, ఏలేరు ఆధునీకరణ పనులు తక్షణం చేపట్టి వ్యవసాయానికి ఊతమివ్వాలని డిమాండ్ చేశారు. . కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పనిగంటల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలకు సిద్ధపడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంకు సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమారులు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో నాయకులు కొల్లా రాజమోహన్, సిఐటియు జిల్లా నాయకులు కే బాబు ప్రసాద్, బి ముత్యాలరావు, కే శ్రీనివాసరావు, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌వి.కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు బోట్ల రామకష్ణ, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గనిరాజు, ఏఎఫ్‌టియు న్యూ జిల్లా కార్యదర్శి కొండూరి కోటయ్య, యువజన నాయకులు జంగాల చైతన్య, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారావు, నాయకులు కె.నలినీకాంత్, కోట మాల్యాద్రి, కొల్లి వెంకటరెడ్డి, కళ్యాణి, ప్రమీల, మల్లికార్జున్, జి.శ్రీనివాసు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : కార్మిక, కర్షక ద్రోహానికి పాల్పడుతూ కార్పోరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్ ను, 4 లేబర్ సాగనంపాలని లేబర్ కోడ్ లు ఉపసంహరణ, వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేసే వరకు దేశవ్యాప్త పోరాటాలకు కార్మికులు, రైతులు సిద్ధం కావాలని ఏపి రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు పిలుపునిచ్చారు. లేబర్ కోడ్ లకు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా నరసరావుపేటలో బుధవారం చేపట్టిన కార్మిక, కర్షక ఐక్యత ర్యాలీ బస్టాండ్ వద్ద నుండి కలెక్టరేట్ వరకు కొనసాగింది. కలెక్టరేట్ వద్ద నిరసనను ఉద్దేశించి గోపాలరావు, కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.రాధాకష్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో వరుసగా 3 వ సారి అధికారం లోకి వచ్చిన మోడీ తన కార్పోరేట్ కంపెనీలకు వ్యవహరిస్తూ దేశంలో కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలు పరిచేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.రాధాకృష్ణ మూర్తి, జిల్లా కార్యదర్శి రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జి.రవి బాబు, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివ కుమారి, నాయకులు కామినేని రామారావు, జి.బాలకష్ణ, హనుమంత రెడ్డి, పేరుబోయిన వెంకటేశ్వర్లు, ఉలవలపూడి రాము, తాళ్లూరి బాబురావు, వివిధ సంఘాల నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు రెడ్ బాషా, తోట ఆంజనేయులు, బి.కొండారెడ్డి, వైవి. వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి : కార్మిక వర్గాల హక్కులను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించాల్సిందిగా కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ సర్కిల్ వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు వి వి జోహార్ లాల్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక సమస్యలను పట్టించుకోకుండా పెట్టుబడిదారుల కాపాడే విధానాలతో ముందుకు సాగుతుందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఏకమవుతున్నాయని, ఈ పోరాటం నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకునేంతవరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ , సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిఐటియు పట్టణ అధ్యక్షులు వై కమలాకర్, సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ, వివిధ సంఘాల నాయకులు కే వెంకటేశ్వరమ్మ, కే శ్రీనివాసరావు, గండికోట దుర్గారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వర రావు, పిల్లల మర్రి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



మంగళగిరిలో



మంగళగిరి రూరల్



తాడికొండలో

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : 4 లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా మంగళగిరి రూరల్ మండలం ఆత్మకూరు, కాజా గ్రామ సచివాలయాల వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వుద్దంటి దుర్గారావు, మేడ రవణమ్మ పొట్లూరి రిబ్కి, ఈశ్వరమ్మ, కాలయ్య, శివకుమారి, ముత్తయ్య జాలమ్మ, తిరుపతమ్మ, పోలమ్మ, సాంబశివరావు పొట్లూరి శీను దుర్గమ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు. **తాడికొండ :** తాడికొండ బస్టాండ్ వద్ద గల లైబ్రరీ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో లేబర్ కోడ్ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు చింతల భాస్కరరావు, బాణావత్ భద్రయ్య జోషి సాంబయ్య కోటేశ్వరరావు సుభాని పాల్గొన్నారు.

ఐలు ఆధ్వర్యంలో రాజ్యాంగ సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు : అఖిల భారత న్యాయవాదుల సంఘం(ఐలు), న్యాయవిద్యార్థి విభాగం ఆధ్వర్యంలో బుధవారం బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో 'రాజ్యాంగ పరిరక్షణ-పౌరుల కర్తవ్యం' అనే అంశంపై విద్యార్థి విభాగం అధ్యక్షులు కె.పుల్లారావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ప్రముఖ కవి, విమర్శకులు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ వివిధ రాజ్యాంగపరమైన కేసులు, జాతీయ ఆర్థిక అసమానతలు, వాటి వల్ల వచ్చే ప్రమాదాల గురించి వివరించారు. కార్యక్రమంలో జనచైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి జి.వి.కృష్ణయ్య, విద్యావేత్త డాక్టర్ డిఎఆర్ సుబ్రహ్మణ్యం, ఐలు ప్రధాన కార్యదర్శి నల్లూరి మాధవరావు, ఐలు హైకోర్టు కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు ప్రసంగించారు. ఐలు నాయకులు అట్లూరి జాషువా డానియల్, బి.సలీం, జి.శేషగిరిరావు, జి.కిరణ్‌కుబాబు, ఎ.ప్రశాంత్ ప్రసంగించారు.



మాట్లాడుతున్న లక్ష్మీనరసయ్య